
ఈనాడు అనంతపురం

ఆదివారం 27 ఆగస్టు 2017 | 16 పేజీలు



“ తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి నీటి విడుదలపై అక్కడి ఇంజినీర్లు రోజుకో మాట చెబుతున్నారు. అసలే తాగునీటి కోసం కటకటలాడుతున్న అనంతకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికే చిత్రావతి సమతుల జలాశయంలో నీరులేక అడుగంటడంతో వివిధ పురపాలికలు, కొన్ని గ్రామాలకు నీరు అందించడం కష్టంగా మారింది. అయినా సరే.. జలాశయ ఇంజినీర్లు మాత్రం రోజుకో నిర్ణయంతో గందరగోళానికి గురిచేస్తున్నారు. ”

జలగాటం!

- హెచ్చెల్సీ నీటిపై కొరవడిన స్పష్టత
- బళ్లారిలో సాగుకు నీరిచ్చే యోచన
- మనకు మాత్రం తాగునీటికే మరి
- అయినా.. ఆన్ అండ్ ఆఫ్‌పై సమాలోచనలు
- అమలు చేస్తే అనంతకు నష్టమే

ఈనాడు - అనంతపురం: తుంగభద్ర జలాశయ పరిధిలో ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. ఎగువ నుంచి నీటి ప్రవాహం తక్కువగా ఉంది. ఈక్రమంలో జిల్లాలో ఈసారి హెచ్చెల్సీ పరిధిలోనూ, దాని దిగువన ఉన్న కాల్వల పరిధిలో ఆయకట్టుకు నీరిచ్చే పరిస్థితి లేదు. కనీసం తాగునీటికి అయినా సక్రమంగా జలాశయం నుంచి నీరు వస్తుందని ఆశలు పెట్టుకుంటే. . అక్కడి టీబీ డ్యామ్ ఇంజినీర్లు పదేపదే నిర్ణయాలు మారుస్తూ గందరగోళానికి తెరదీస్తున్నారు. హెచ్చెల్సీలో ఎగువన కర్ణాటక పరిధి వరకు కూడా సాగుకు నీరివ్వమని ఒకసారి, మళ్లీ ఇప్పుడు అక్కడ సాగుకే నీరు ఇవ్వనున్నట్లు మరోసారి.. ఇలా రకరకాల నిర్ణయాలు తీసుకుంటున్నారు. హెచ్చెల్సీలో ఎగువన తీసుకునే నిర్ణయం, దిగువన మన జిల్లాపై ప్రభావం చూపనుంది.

తాగునీటి కష్టాలు...

తుంగభద్ర జలాశయంలో శనివారానికి 58.984 టీఎంసీల మేర నీటి నిల్వ ఉంది. జలాశయం నుంచి మన జిల్లాకు వచ్చే ఎగువ

మిగతా 7లో

ప్రాజెక్టు.. నీటి నిల్వ (టీఎంసీల్లో)

తుంగభద్ర	58.984
పీఏబీఆర్	1.410
ఎంపీఆర్	0.174
సీబీఆర్	0.144

వినాయక.. విజయదాయక 3

అందరివాడికి ఆత్మీయ సత్కారం 8,9

ఏకదంతం.. బహు రూపం! 11

గణేశా.. మదీశా



ప్రథమ పూజిత శరణు గణేశ.. ప్రమద గణాధిపతి శరణు గణేశ అంటూ ప్రతి మది గణపయ్య స్మరణతో పులకించింది. వినాయక చవితి ఉత్సవ శోభ మిన్నంటింది. అనంతలోని అరవింద్‌నగర్‌లో గంధం చెక్కలతో తీర్చిదిద్దిన గణపతి ప్రతిమ ప్రత్యేకంగా ఆకర్షించింది.

నిమజ్జనంపై నిఘా!

- ప్రమాదాల నివారణే ధ్యేయం
- ఉత్సవ నిర్వాహకులకు ఎస్పీ హెచ్చరిక

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించడమే ధ్యేయమని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో వినాయకచవితి పర్వదినం ఎలా ముగిసిందో.. నిమజ్జన

మిగతా 7లో

రైతు దంపతులపై వేటకొడవళ్లతో దాడి

☛ తోట వద్ద విద్యుత్తు లైను విషయంలో కలహం ☛ భర్త మృతి.. భార్య పరిస్థితి విషమం



హత్యకు గురైన రామేశ్వరయ్య

యల్లనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైను ఏర్పాటు విషయంలో ఇద్దరు రైతు మధ్య స్పర్థలు తారాస్థాయికి చేరుకుని ఒకరి హత్యకు దారితీశాయి. ఉసూరుతీసిన కరెంటు సమస్య కారణంగా పండగ రోజే విషాదం నెలకొంది. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం దుగ్గుపల్లి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి రామేశ్వరయ్య(60), భార్య సులోచనమ్మ (55)లపై శుక్రవారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఆరుగురు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాల్లో వచ్చి ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడి వేటకొడవళ్లతో కిరాతకంగా భార్యభర్తలను నరికారు. తీవ్రగాయాలతో ఉన్న వారిద్దరిని తాడిపత్రి ప్రభుత్వాసుపత్రి 108 వాహనంలో తరలించారు. గాయపడిన భార్యాభర్తలను ప్రథమ చికిత్సను 108 సిబ్బంది రంగనాథ్ చేసి ఆసుపత్రికి తీసుకొచ్చారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు రామేశ్వ్యయ్య ఊరు బయట తోటలో ఇంటిని నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాడు. కల్లూరు గ్రామానికి చెందిన శ్రీరామిరెడ్డి కుమారుడు శివ (శివారెడ్డి) తోట రామేశ్వరయ్య తోట పక్కనే ఉంది. దీంతో విద్యుత్తు లైను నుంచి కరెంటు వాడుకోవద్దని చెప్పినా రామేశ్వరయ్య వాడుకున్నాడంటూ శుక్రవారం ఉదయం ఇద్దరూ గొడవపడ్డారు. దీంతో కక్ష పెంచుకుని తన భర్తపై దాడి చేసినట్లు బాధితురాలు సులోచనమ్మ తాడిపత్రి ప్రభుత్వాసుపత్రిలో తాడిపత్రి గ్రామీణ సీఐ ముందు వాపోయింది. భర్త రామేశ్వరయ్యపై వేటకొడవళ్లతో దాడికి దిగిన సమయంలో సులోచనమ్మ ప్రాధేయపడినా వదలలేదు. భర్తతో పాటు తనను కూడా చంపాలని అడ్డువెళ్లగా.. ఆమెను కూడా వదిలిపెట్టలేదని తెలిపింది. రామేశ్వరయ్య మెడపైన నరికారు. కుడిభుజం, తల భాగంలో కూడా తీవ్ర గాయాలయ్యాయి. సులోచనమ్మకు మెడపై, చేతికి, తలకు గాయాలైనట్టు వైద్యుడు అజేంద్ర పేర్కొన్నారు. రామేశ్వరయ్యకు తీవ్రగాయాలతో అపస్మారకస్థితిలో ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించామన్నారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి గ్రామీణ సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి, గ్రామీణ ఎస్సై రామకృష్ణారెడ్డిలు హుటాహుటిన తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. అనంతపురం నుంచి మెరుగైన వైద్యం కోసం భార్యాభర్తలను కర్నూలుకు తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామేశ్వరయ్య తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సులోచనమ్మ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారని వాపోయారు. మృతిచెందిన రామేశ్వరయ్యకు ఇద్దరు కుమారులు. వీరు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు హత్యకు పాల్పడిన ఆరుగురు వ్యక్తులపై 307 సెక్షను కింద కేసును నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్సై శ్రీనివాస్ చెప్పారు. మృతదేహాన్ని స్వగ్రామం దుగ్గుపల్లికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. దీనికి పలువురు సీపీఐ నాయకులు హాజరయ్యారు.



చికిత్స పొందుతున్న సులోచనమ్మ

ఉలిక్కిపడిన దుగ్గుపల్లి

మండలంలోని దుగ్గుపల్లి గ్రామానికి చెందిన రామేశ్వరయ్యపై వేటకొడవండ్లతో ఆరుగురు వ్యక్తులు దాడి చేసి కిరాతకంగా నరికివేసినట్లు స్థానికులు చెబుతున్నారు. తీవ్రంగా గాయపడిన స్థితిలోనే సులోచనమ్మ చరవాణి ద్వారా విషయాన్ని దుగ్గపల్లిలో బంధువులకు తెలిపింది. వెంటనే ట్రాక్టరు వేసుకొని అక్కడికి చేరుకుని వాహనంలో తాడిపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఆరుగురు వ్యక్తులు ఒక్కసారిగా భార్యభర్తలపై వేటకొడవళ్లతో దాడిచేసిన ఘటనతో దుగ్గుపల్లి ఉలిక్కిపడింది. రామేశ్వరయ్య సుమారు 15 సంవత్సరాలుగా సీపీఐలో చురుగ్గా కొనసాగుతున్నాడు. దీంతో కరెంటు విషయం కాక మరేదైనా ఈ హత్యకు కారణమై ఉంటుందా అని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కల్లూరు గ్రామంలో పోలీసుల పహారా కాస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యల్లనూరు ఎస్సై శ్రీనివాస్, ఏఎస్సై క్రిష్ణమూర్తి పోలీసు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు.



వివరాలను సేకరిస్తున్న గ్రామీణ సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి

ప్రాణాలు బలిగొన్న విద్యుత్తు



శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



మృతుడు రాఘవ

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఎదిగిన కుమారుడు కుటుంబానికి అండగా ఉంటాడని ఆ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఊహించని దరిమిలా విద్యుత్తు బలిగొనడంతో ఆ తల్లిదండ్రులు కుప్పకూలారు. గుండెలవిసేలా రోదించిన వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. వివరాలు ఇవీ.. కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం నగరడోన గ్రామానికి నగేష్ కుమారుడు రాఘవ (24) ఎలక్ట్రీషియన్. గ్రామానికి చెందిన ఒక రైతు మోటారును మరమ్మతు చేయడానికి వెళ్లాడు. ఈక్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. విద్యుత్తు పనులు చేస్తూ వచ్చే ఆదాయంతో కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ‘భద్రం బిడ్డా.. కరెంటుతో చెలగాటం వద్దని నిత్యం చెప్పేవాళ్లమనీ.. తాము భయపడినట్లుగానే ప్రాణాలు కోల్పోతాడని ఊహించలేదని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. రెండో పట్టణ పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా.. చిప్పగిరి పోలీసులు కేసును నమోదు చేశారు.

యువకుడి దుర్మరణం



మృతుడు ప్రతాప్

పుట్టపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. కొట్లపల్లికి చెందిన ప్రతాప్(20) పొరుగునున్న బుగ్గపల్లికి శుక్రవారం ద్విచక్రవాహనంలో బయల్దేరాడు. మిట్టప్రాంతం దాటాక మలుపులో అదుపు చేయలేక బండకు ఢీకొట్టాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడి మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

బస్సు ఢీకొని విద్యార్థి మృతి



మృతి చెందిన సందీప్‌కుమార్

మడకశిర, న్యూస్‌టుడే: బస్సు ఢీకొని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి దుర్మరణం చెందాడు. మడకశిరలో 108 అంబులెన్స్ చోదకుడిగా పనిచేస్తున్న బి.పి.ప్రకాష్ కుమారుడు సందీప్‌కుమార్(20) పట్టణంలోని పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి. శుక్రవారం కళాశాల నుంచి ద్విచక్రవాహనంలో వస్తుండగా బెంగళూరు నుంచి పావగడకు వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. అన్న మృతి చెందాడని తెలిసి మనస్తాపానికి గురైన చెల్లెలు బ్లెస్సీ మౌనిక ఆత్మహత్యాతయ్నానికి పాల్పడింది. తక్షణం గమనించిన కుటుంబీకులు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటుందని ఎస్సై లింగన్న తెలిపారు. ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమాదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక ఆర్టీసీ బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

కందుకూరులో విషాదం

☛ వినాయక ఉత్సవంలో అపశ్రుతి ☛ బాలుడి మృతి



మృతి చెందిన నిఖిత్

కందుకూరు (ఎస్కేయూ), న్యూస్‌టుడే: అనంత గ్రామీణ మండలం కందుకూరులో విషాదం నెలకొంది. వినాయక ఉత్సవాల్లో అపశృతి చోటుచేసుకుంది. అప్పటి దాకా తోటి పిల్లలతో ఆడుతూ పాడుతూ ఉన్న బాలుడు విద్యుదాఘాతంలో మృతి చెందాడు. అనంతపురం గ్రామీణం కందుకూరులో శనివారం సాయంత్రం విద్యుదాఘాతంతో నిఖిత్ (12) మృతి చెందాడు. వినాయక పండగను పురస్కరించుకుని గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మండపం వద్ద సీరియల్ లైట్లను బాలుడు తాకడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో హుటాహుటిన అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఇటుకలపల్లి ఎస్ఐ నాగభూషణం తెలిపారు. నారాయణస్వామి దంపతులకు కొడుకు, కూతురు ఉన్నారు. అందులో నిఖిత్ 7వ తరగతి చదువుతున్నాడు. ఈ ఘటనతో తల్లిదండ్రులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదం అలుముకుంది.

ఇద్దరి మృతితో విషాదం

న్యాయం చేయాలని బాధితుల ఆందోళన



హనుమంతు మృతదేహంతో బైఠాయింపు



బళ్లారి విమ్స్‌లో మరణించిన బసవరాజు

రాయదుర్గం పట్టణం, గ్రామీణం: మండలంలోని 74 ఉడేగోళం గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదంలో గురువారం హనుమంతు మృతి చెందగా.. కర్ణాటకలోని బళ్లారి జిల్లా చెన్నరాయుని కోట గ్రామానికి చెందిన బసవరాజు (12) చికిత పొందుతూ శుక్రవారం ప్రాణాలు వదిలాడు. వివరాలు ఇవీ... రాయదుర్గం- అనంతపురం ర.భ. ప్రధాన రహదారిలోని 74 ఉడేగోళం సమీపంలో ఈనెల 24న గురువారం ఆటో- ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో గుమ్మఘట్ట మండలం మారెంపల్లికి చెందిన హనుమంతు మరణించాడు. మరో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం బళ్లారికి తరలించారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ తీవ్ర గాయాలపాలైన బసవరాజు అనే బాలుడు కూడా శుక్రవారం మరణించడంతో మారెంపల్లిలో తీవ్ర విషాదం నెలకొంది. మారెమ్మ పండుగ కోసం వచ్చిన బావమరిది బసవరాజు, మామ హనుమంతు మరణించగా.. వారి బంధువు నాగరాజు ఆసుపత్రిలో ఉన్నాడు. అతడి తలకు బలమైన దెబ్బలు తగిలి కాలు విరిగింది. దీంతో రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య రెండుకు చేరుకుంది. అతి వేగంతో ఇద్దరు మరణించగా, మరో ముగ్గురు ఆసుపత్రుల్లో ఉన్నారు. మరోవైపు శుక్రవారం హనుమంతు బంధువులు ప్రమాదానికి ఓ వ్యక్తి కారణమని పేర్కొంటూ శవంతో బైఠాయించారు. వారు మాట్లాడుతూ, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపటంతోనే హనుమంతు చనిపోయాడనీ.. ఇతరులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనీ.. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన నిర్వహించారు. ఈవిషయం తెలుసుకున్న సీఐ చలపతిరావు, ఎస్ఐ మహానంది సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని బంధువులకు సర్దిచెప్పారు. నిందితుడిపై చట్టపరంగా కేసు నమోదు చేశామనీ, శవంతో బైఠాయించడం తప్పనీ.. ప్రమాదానికి సంబంధించి కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు. దీంతో వారు మృతదేహాన్ని మారెంపల్లికి తరలించారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ - కేజీ

కోడిమాంసం -	రూ. 140
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.170
బోన్‌లెస్ -	రూ.300
హోల్‌సేల్ లైవ్ -	రూ 77
నాటుకోడి (లైవ్) -	రూ.330
నాటుకోడి మాంసం -	రూ.350

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ.440
గొర్రె మాంసం- కేజీ రూ.380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ.120
కట్ల రూహు చేపలు రూ.130
బాంగ్డా చేపలు- రూ.200
బోన్‌లెస్ చేపలు- రూ.220
చిన్న టైగర్ రొయ్యలు- రూ.240
పీతలు - రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) - రూ.52
హోల్‌సేల్(100) - రూ.400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	302.00	275.00
గరిష్ఠ ధర:	478.00	395.00
సగటు ధర:	393.00	460.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... అర్జున్‌రెడ్డి
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. విఐపి2
- గౌతమి... లై
- త్రివేణి... వివేకం
- తరంగిణి... ఆనందో బ్రహ్మ
- తేజస్విని... ఏ జంటిల్‌మ్యాన్
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. అర్జున్‌రెడ్డి
- స్వప్న... గజ్జల గుర్రం
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... అమీ తుమీ


బోయవీధిలో అమ్మవారిగా..


అంబారపువీధిలో అయ్యప్పగా..


రెడ్డివీధిలో మొక్కజొన్న కంకిలో విఘ్నేశుడు


బెస్తవీధిలో 10,200 గాజులతో..


సప్తగిరి కూడలిలో..


ఆర్.ఎఫ్ రోడ్డులో జీఎస్టీ వినాయకుడు

వినాయక.. విజయదాయక

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: అనంత నగరంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వాడవాడలా ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి విభిన్న రూపాల్లోని గణనాథులను కొలువుదీర్చారు. విఘ్నాలను తొలగించి శుభాలు కలుగజేయాలని నగరవాసులు వేడుకుంటున్నారు. మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. పలుచోట్ల సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసే పురాణ కథలు, కదిలేబొమ్మల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

- చిత్రాలు: ఈనాడు, అనంతపురం


బోయవీధిలో శ్రీకృష్ణుడిగా



రెండో రోడ్డులో..


సాయినగర్ 7వ రోడ్డులో సూర్యభగవానుడు


మూడో రోడ్డులో బాహుబలి


రాజాహోటల్ వద్ద బాహుబలి..


లడ్డు, ఉండ్రాళ్లు ఆరగిస్తూ..




విద్యుత్‌నగర్ సర్కిల్‌లో బాలకృష్ణుడిగా...

రఘువీరా టవర్స్ వద్ద సుబ్రమణ్యస్వామి ఆకారం





మైత్రీ ఆసుపత్రివద్ద నారదుడిగా..


విద్యారణ్య చౌక్‌లో పైనాపిల్‌తో..


రహమత్‌నగర్‌లో..


సోమనాథ్‌నగర్‌లో నెమలి పించాలతో


కమలానగర్‌లో 108 చేతుల గణనాథుడు

హిందూపురం

గ్రామసభలో 16 వినతులు

కంచిసముద్రం(లేపాక్షి), న్యూస్‌టుడే: మండలంలోని కంచిసముద్రంలో నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలో 16 వినతులు వచ్చినట్లు ఆర్ఐ మురళి తెలిపారు. నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు కోరుతూ 7, పాస్‌పుస్తకం మార్పునకు 1, అడంగల్ నమోదుకు 3, ఆధార్ అనుసంధానానికి 5 వినతులు వచ్చాయన్నారు. గ్రామసభలో సర్వేయర్ రాము, వీఆర్వో సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా రమేష్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూపురం మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా మున్సిపల్ ఇంజినీర్ రమేష్‌ను నియమిస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కమిషనర్ విశ్వనాథ్ బదిలీ యత్నాల్లో భాగంగా ఈ నెలాఖరు వరకు సెలవుపెట్టారు. ఆ తర్వాత బదిలీపై వెళ్లిపోయే అవకాశం ఉండడంతో మున్సిపల్ ఇంజినీర్ రమేష్‌కు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి.


రైల్వేరోడ్‌లో...


కట్టకింద ప్రాంతంలో..


ముద్దిరెడ్డిపల్లి


లేపాక్షిలో


హిందూపురంలో


జనగణ నాయకా... జయహో

వినాయక చవితిని నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ప్రత్యేక అలంకరణలతో సిద్ధం చేసిన మండపాల్లో వినాయకప్రతిమలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ప్రతిమలను దర్శించుకొనేందుకు ప్రజలు బారులు తీరారు. కొన్ని ప్రాంతాల్లో నిమజ్జనం కూడా చేశారు. పురంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

– న్యూస్‌టుడే, హిందూపురం బృందం


ముద్దిరెడ్డిపల్లిలో బారులు తీరిన భక్తులు


లక్ష్మీనగర్‌లో...


ముద్దిరెడ్డిపల్లిలో బాబా దేవాలయం వద్ద...


మేళాపురంలో...







భవానిశంకర భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి, మారుతిసేవా సంఘం ఆధ్వర్యంలో, డీబీకాలనీలో..


పరిగి బోయపేటలో...


సుంకులమ్మ దేవాలయం వద్ద..


చిలమత్తూరులో...

హిందూపురం


ప్రతిభ పురస్కారాల ప్రదానంపై నేడు సమావేశం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: గత ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరచి ఉప్పర(సగర) విద్యార్థులకు భగీరథ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందించనున్నారు. ఈ విషయమై సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం సమావేశం ఏర్పాటుచేసినట్లు సంఘం నాయకులు తెలిపారు.

శాంతియుతంగా జీవించాలి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విశాలహృదయంతో శాంతియుతంగా జీవించాలని పాంచజన్య బ్రిలియంట్ పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. పాఠశాలలో శనివారం గులాబిరంగు దినోత్సవం జరుపుకొన్నారు. అత్యధికమంది విద్యార్థులు ఇదేరంగు దుస్తులతో హాజరయ్యారు. గులాబిరంగు ప్రాధాన్యతను పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయిని గాయత్రి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి నందకుమార్, ఏవో భాస్కర్, సహాయ ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర, శశికళ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సేవలు ప్రశంసనీయం



శివన్నను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

ఊటుకూరు(పరిగి), న్యూస్‌టుడే: విద్యాభివృద్ధితో పాటు సామాజిక కార్యక్రమాల్లో ఉపాధ్యాయుడు శివన్న చేసిన సేవలు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఊటుకూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీకంఠప్ప అధ్యక్షతన బదిలీపై వెళ్లిన శివన్నను సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘ నేతగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమలత, వెంకటేశ్వర్లు, శ్రీనివాసమూర్తి, అనిల్‌ప్రతాప్, మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇర్ఫాన్, ఫణీంద్ర, వెంకటేశ్, హరిప్రసాద్, మల్లికార్జున నాగభూషణం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు సోమశేఖర్, చంద్రశేఖర్, ధనమూర్తి, దాలెళప్ప పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేసే వరకు పోరాటాలు

కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులు ఎస్సీ వర్గీకరణపై మాట్లాడంలేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కోడూరు పంచాయతీ కొడికొండ చెక్‌పోస్టులో మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం కిందట మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై అనుచిత వ్యాఖ్యల చేశారని, ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలన్నారు. లేదంటే వచ్చేనెల 5న అనంతపురం పట్టణ బంద్ నిర్వహిస్తామని తెలిపారు. 31న కళ్యాణదుర్గంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, మండల నాయకులు బండి నరసింహప్ప, కదిరెప్ప, గోవిందప్ప, సతీష్, చౌడప్ప, వెంకటేశులు, రామాంజి, మురళి, ప్రసాద్, రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ప్రవేశ గడువుపెంపు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి అక్టోబరు 7వరకు గడువు పొడిగించినట్లు కేంద్రం సమన్వయకర్త భోజప్ప తెలిపారు. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించి మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

EENADU THE CLASSIFIEDS WAY

BIRTHDAY GREETINGS



AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

NURSERY

లక్ష్మి వెజిటబుల్ నర్సరీ. అనంతపురం రోడ్డు, సంజీవపురం గ్రా॥, బత్తలపల్లి మం॥. మావద్ద టమోటా, వంగ, మిరప, కోసిపువ్వు, చెండుమల్లి నార్లు లభించును. M.సూరి, M.శ్రీరాం. Cell: 9849855546, 8886995850.

చంద్ర వెజిటబుల్ నర్సరీ. మావద్ద హైబ్రిడ్ నార్లు ఆర్డర్లపై లభించును. కదిరి రోడ్డు, ఆర్.డి.టి.హాస్పిటల్ ప్రక్కన, బత్తలపల్లి. రామానాయుడు. Cell: 9493163572, 9985354889.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Area Wise Dealers Wanted For ORPAT Fan's Low Investment High Returns Cont Deepak 7013364604, 9246540514.

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Excellent Home Business Opportunity become the Country No-1, Children's Abacus Education Company Franchises by Investing Rs. 33K Only, Vedic Maths Complimentary along with this Offer. Ltd. Centers Available. Cont: 9290446775

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975

నాగేంద్ర కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ & హైడ్రాలిక్ మిషన్స్ అమ్మకం. తయారైనవి కొంటాం, Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, వైజాగ్ ✆ 88850 99387. (నో ఛార్జెస్).

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

FOR SALE

SALE/LEASE

Full Fledged, Profit Making 50 Bedded Spacious Hospital with Modern Operation Theatres, Special Rooms and Spacious General Wards. Situated in Prime Locality, Kurnool Town, Kurnool (Dist), Andhra Pradesh. Available for Sale/Lease. Interested Parties may send their particulars Box No. 716, C/o. EENADU, Munagalapadu (V), Kurnool (Dt.), Andhra Pradesh.

PACKERS & MOVERS

మీరు ఇల్లు లేదా ఆఫీసు మారాలనుకుంటున్నారా. వెంటనే సంప్రదించండి. హనుమాన్ ప్యాకర్స్ & మూవర్స్, K.తిమ్మారెడ్డి, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, అనంతపురం. 8790704204.

శ్రీదుర్గా ప్యాకర్స్ & మూవర్స్. మీరు ఇల్లు మారుతున్నారా? వెంటనే సంప్రదించండి. All Over India. Office 3rd రోడ్, సాయిబాబా గుడి దగ్గర. Ph: 9849126992, 08554-230992.

BEAUTY / PERSONAL CARE

BEAUTY PARLOUR

ఫరెవర్ బ్యూటీ క్లాసిక్ వైట్ ఫెయిర్నెస్ క్రీమ్స్, వాటర్ బేస్డ్ హెయిర్ ఆయిల్స్, స్త్రీలకు ఛాతి ఫిట్‌నెస్ ఆయిల్స్, క్రీమ్స్, హోల్‌సేల్ బ్యూటీ పార్లర్ ఐటమ్స్ కొరకు 9866966117.

COMPUTER EDUCATION

Introduction Offer C, M.S.office, Web Technology, HTML, Any Course only 500/- Spoken English - 1500/- Mouse I Tech, Ph: 9966328889.

EDUCATION

DMLT (ల్యాబ్ టెక్నీషియన్) 2 సం॥ల కోర్సునకు గత 20 సం॥ల నుంచి అద్భుత విజయాలు సాధిస్తున్న SEEDS పారా మెడికల్ కాలేజ్ నందు 2017-18 సం॥ నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత ఏదైనా ఇంటర్ పాస్. అర్హులైన SC, ST, BC, EBC, మైనార్టీలకు స్కాలర్‌షిప్ కలదు. కొన్ని సీట్లు మాత్రమే కలవు. సంప్ర: డా॥ A.కేశన్న, SEEDS పారా మెడికల్ కాలేజ్, కమలానగర్, ATP. Cell: 9440255034, 7330865311.

HEALTH CARE

AYURVEDIC

స్పైనల్‌కేర్ స్పెషలిస్ట్ Dr. B.M. జేకబ్ BAMS (కేరళ) గారు ప్రతినెల రెండవ ఆదివారం అమూల్య కేరళ ఆయుర్వేదం, అనంతపురం విచ్చేస్తున్నారు. అపాయింట్‌మెంట్ కొరకు 221110, 9440785957.

REAL ESTATE

హయత్‌నగర్ మం॥లో &వనస్థలిపురం నందు ప్లాట్లు కొనబడును. శ్రీదేవిక రియల్ఎస్టేట్స్, కుంట్లూరుto నాగోల్‌రోడ్, హయత్‌నగర్. తంగిరాల చంటి. ✆ 9393568043, 9951879117.

FLAT FOR SALE

2 BHK Flat For Sale: (1100 Sq.Fts) రామచంద్రనగర్ (బస్టాండుకు దగ్గరగా)లోని లక్ష్మిప్రియ అపార్ట్‌మెంట్ Flat No.001, లిఫ్ట్, నీటివసతి కలదు. Cont: 9032006577.

HOUSE FOR SALE

అనంతపురం RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లలో 2 BHK హౌస్, 42 Lakhsకు కట్టించి ఇవ్వబడును. Only One ప్లాటు మాత్రమే కలదు. సంప్ర॥ 9966738330, 9949999621.

Your Powerful 5 Lines Classified Ad will cost you Rs.230/- Extra 5% GST

LAND FOR SALE

Agricultural Land 240/120/or 30 Acres for Sale. 24KM from Gudur, Chennai Highway, Nellore Dist. Clear Title Canal Irrigation. Now Excellent Location. No Labour Problem Good Value For Investment. 9948042212.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

అనంతపురం To బెంగళూరు వెళ్ళే N.H ప్రక్కన కమర్షియల్, రెసిడెన్షియల్ DTCP అప్రూవల్ కలిగిన ప్లాట్స్ తక్కువ ధరలో కలవు. cont: 7995060896.

అనంతపురం TV టవర్ దగ్గర సర్వేనెం. 94/3, 7.5 సెంట్ల స్థలం అమ్మబడును. Contact: 9032006577.

హిందూపురం పట్టణం 12వ వార్డులో బెంగుళూర్ రోడ్ ఫళనీనగర్ నుంచి మార్కెట్‌యార్డ్ పోయే దారిలో 20 సెంట్లు సౌత్‌రోడ్ కాంపౌండ్ కలది East - 110 feet, West - 102, North - 81.5, South - 81.5 సైజుగల సైటు అమ్మకానికి కలదు. సంప్ర: 9440243793.

అమరావతి-కడప ఎక్స్‌ప్రెస్‌హైవే ఆనుకుని పోరుమామిళ్లకు చేరువలో శ్రీగంధం మొక్కలతో కూడిన ఫాంల్యాండ్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి ✆ 9959117475.

WANTED

అనంతపురం పట్టణానికి 4 కి.మీ. లోపు 50 లేక 100 సెంట్ల క్లియర్ టైటిల్స్ గల స్థలము కావలయును. Cell: 93939 30066.

LAND REQUIRED

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వెంచర్ వేయుటకు బళ్ళారి రోడ్డు మరియు HYD Highwayకి 3-5 ఎకరముల స్థలము కావలెను. Land Owners సంప్రదించగలరు. 9177769055.

REPAIRS

రిపేరి & ట్రైనింగ్ అన్ని రకములు T.V.లు, ల్యాప్‌టాప్స్, సెల్‌ఫోన్స్ A.C., ఫ్రిడ్జ్, వాషింగ్‌మెషిన్, ఇన్‌వర్టర్, గీజర్ మొ॥ రిపేరి చేయబడును & ట్రైనింగ్ 100% ప్రాక్టికల్స్ & థియరీ. ATP. 9502908608.

JOBS

10th PASS/ FAIL వారానికి 3,000/-, ఉండడానికి రూము + భోజనం ఉచితం. వయస్సు 18 నుండి 40 సం॥లోపువారు కావలెను. No Extra Fees. ✆ 73973 25255.

రక్షిత హోంకేర్ (హైద్రాబాద్)లో వృద్ధులకు పని చేయుటకు అటెండర్లు నర్సులు 18-45 సం॥ స్త్రీ, పురుషులు కావలెను. జీతం+వసతి ✆ 9963376879/ 8885529299

జెమిని డిజిటల్ ప్రెస్, ATP నందు పనిచేయుటకు టెక్నికల్ స్టాఫ్ (ఫోటోషాప్ తెలిసిన వారికి ప్రాధాన్యత) & ఆఫీస్‌స్టాఫ్ కావలెను. స్వయంగా బయోడేటాతో హాజరు కావలెను. Cont: 9440285945.

నర్సింగ్‌స్టాఫ్ కావలెను: ప్రముఖ చిన్న పిల్లల నర్సింగ్‌హోం నందు పనిచేయుటకు GNM నర్సింగ్‌లో అనుభవం (చిన్న పిల్లల హాస్పిటల్‌లో పనిచేసినవారు) కావలెను. Cont: 9701022122.

హిందూపురం, మడకశిర, కొత్తచెరువు, కళ్యాణదుర్గం ప్రాంతాలలో సోనాలికా ట్రాక్టరు షోరూముల నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అర్హత, అనుభవము బట్టి ఆకర్షణీయమైన జీతం. 7799951001 / 7799951002.

S.H.O.వైద్యసేవాసంస్థకు MLT/DMLT/ B.Sc-MLTల్యాబ్ టెక్నీషియన్స్, D/B/M ఫార్మశీ, M.Sc.బయో/మైక్రో/న్యూట్రీషియన్ చేసినవారు, కారుడ్రైవర్స్, తెలుగు D.T.P. ఆపరేటర్స్ కావలెను. జీతం. 8-15వేలు, ఉచిత నివాస వసతి. సంప్ర. S.H.O, 2/1, బ్రాడీపేట, గుంటూరు-2. ✆ 98483 91212

డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన నిరుద్యోగులకు మంచి అవకాశం. పోస్టులు: హెవీ డ్రైవర్స్, అర్హత: హెవీ లైసెన్స్ (HGV). జీతం: బేసిక్ రూ. 17,600/- + ఇన్సెంటివ్ 1,000 to 10,000. Insurance: 2 Lakhs (Hospital), 10 Lakhs (Others) సంప్ర: Rivigo Services Pvt., Ltd., NH-44, గేట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా, కాశేపల్లి టోల్‌గేట్ దగ్గర, గుత్తి, అనంతపురము జిల్లా. Cell: 9533028778, 9164333367.

వినాయక మోటర్స్. (మహేంద్ర ట్రాక్టర్స్) హిందూపురం. బ్రాంచి నందు మడకశిర, గుడిబండ, అమరాపురం, రొళ్ళ, అగళి మరియు పెనుకొండ, రొద్దం మండలాల్లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మార్కెట్ అనుభవం మరియు టూవీలర్ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 9603347461.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్ కం॥ ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,000 + OT రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9550193895.

Wanted Experienced Primary School Lady Co-ordinator, Qualified Biology Teacher and Primary Mother Teacher's and Immidiatly Contact: Yasoda Concept School, DMM. 9391218899, 8328193827.

అనంత న్యూస్ దినపత్రికకు పట్టణ, మండలాలలో ఫుల్/పార్ట్ టైం విలేకర్లు కావలెను. ఇంటర్వ్యూ తేది 28-8-17. సంప్ర: న్యూ మమత హోటల్ ఎదురుగా ATP. Ph: 9490391626.

TV 24x7 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ. జీ: 18,000 ✆ 9676452995/ 9553308421.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

Wanted for Domestic /Ship Shipyard Room Boy / Bell Boy / Utility Boy / Heavy / Light Driver / JCB Operator / Fork Lift Fitter / Painter / Carpenter /Mason Doctor (M.B.B.S), Captain (Ship-CDC) Captain Store Keeper, Cashier, Casino Cashier, Bar tender, Store Keeper (F&B) Counter Sales Executive, Security Incharge / Officer Receptionist, A/C Technician. Contact: Overseas Link Job Placement, 15/1&2, Swathi Greatbrands Upstairs, Gandhi Chowk, R.S. Road, Guntakal. Anantapur (D), Ph: 7306232005, 7670910157, 9885387109, 9885380532.

Wanted Teachers for Primary English, Maths, Social, Contact Andhra Public School, Narasaraopet, Guntur Dist (A.P) Ph: 81427 77617, 81427 77618.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

కావలెను: పెనుకొండ V.K.Wines నందు పనిచేయుటకు 18 నుండి 40 సం॥లు వయసుగలిగి చురుకుగా, చలాకీగా ఉన్న అభ్యర్థులు కావలెను. సంప్ర॥ 9440431355, 9848598859.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

ఇంటివద్ద ఉండి పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ జాబ్‌చేస్తూ అధిక సంపాదన సంపాదించడం కొరకు సంప్రదించండి. ✆ 095764 93760, 075649 14271.

కళ్యాణదుర్గంలో శ్రీ వాసవి డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. 9985897927.

ప్రముఖ బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు డిగ్రీ చదివిన, కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించండి. 7827828888.

ల్యాబ్ టెక్నీషియన్ సర్టిఫికెట్ కలిగి, అనుభవం కలిగిన పెనుకొండ ప్రాంతీయులు కావలెను. జీతము 8000/- మరియు బ్యాడ్జ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు కావలెను. 7396778592, 9966712149.

మన ఆటోమొబైల్స్, రాంనగర్, ATP నందు పనిచేయుటకు సర్వీస్ సీనియర్ సూపర్‌వైజర్స్, మెకానిక్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సెల్: 9849061889.

Required Teachers with good Communication Skills and Experience. Ph: 9866737348, 9866743745.

Wanted Branch Managers for a Reputed Insurance Co., for Anantapur. EQ: Degree/MBA. Age: 30+Y. Exp. 5 Years in Pharma/FMCG/ Mktg. Salary: 37,500 - 50,000/- + Incentive. Contact: Y.V.Nanda Kishore, Cell: 9642990535.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

FACULTY / TEACHERS

బత్తలపల్లిలోని విజ్ఞానభారతి విద్యాలయం నందు పనిచేయుటకు 1to 5th Class బోధించుటకు అన్ని సబ్జెక్టులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు కావలెను. సంప్ర॥ Cell: 8328302604.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

శ్రీరేణుకా ట్రావెల్స్ - కావేరి పుష్కరాలకు గాను స్పెషల్‌యాత్రలు. 11-9-17 నుంచి 23-9-17వరకు హొగినేకల్లు, భవానీకి డైలీ బస్సు సౌకర్యం కలదు. టిక్కెట్ వెల 1500/- మరియు మైసూరు, శ్రీరంగపట్నం, త్రివేణి సంగమంకు టిక్కెట్టువెల 1300/- నాలుగు రోజులు మైసూరు, ధర్మస్థలం, వర్ణాడు, శృంగేరి, తేదీలు: 11,15,20,23-9-17, టిక్కెట్టువెల 3000/-. 22-9-17, 6 రోజులు మైసూరు, ధర్మస్థలం, వర్ణాడు, మురుడేశ్వర్, గోకర్ణ, టిక్కెట్టువెల: 5500/-. 22-9-17, 6 రోజులు రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, భవానీ టిక్కెట్టువెల 5500/-. Ph: 9440556717, 9059061551, 9966740770.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రవాణాశాఖలో నూతన సౌకర్యం

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: వాహనదారుడి పేరు మార్పిడి (ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్) ఆన్‌లైన్లో చేసుకునే అవకాశం అందుబాటులోకి వచ్చిందని రవాణాశాఖ ఉప కమిషనర్ డాక్టర్ సుందర్ తెలిపారు. జిల్లాలో అనంతపురం, హిందూపురం రవాణాశాఖ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ప్రక్రియ శనివారం నుంచే అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇరువురు ఆధార్ కార్డు, ఒరిజినల్ రిజిస్ట్రేషన్ కార్డు(ఆర్‌సీ కార్డు), వాహన బీమా పత్రాలను తీసుకుని రవాణాశాఖ కార్యాలయానికి రావాల్సి ఉందన్నారు. వాహనం కొన్నవారు, అమ్మినవారు తమ బొటనవేలి ముద్రలను డిజిటల్ సిగ్నేచర్ (కంప్యూటరు)లో నమోదు చేయాలని సూచించారు. ఈ సేవలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన రుసుంను డెబిట్‌కార్డుతో చెల్లించాలన్నారు.




రైలు పట్టాలపై వృద్ధుడి మృతదేహం

రైలు ఢీ: వృద్ధుడి దుర్మరణం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణ పరిధిలోని సైతోట సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం గూడ్సు రైలు ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ రమేష్ వివరాల మేరకు... రాయదుర్గం మండలం గ్రామదట్ల గ్రామానికి చెందిన జక్కులవడికి గొల్ల బడప్ప(80)కు చెవుడు ఉంది. ఆరోగ్యం కూడా సరిగా లేదు. ఈ క్రమంలో శుక్రవారం గూడ్సు రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. ప్రమాదమా? ఆత్మహత్యా అనేది విచారణలో తేలాల్సి ఉంది. ఈమేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలి బంధువుల వివరాల మేరకు గంగాధర్ అనే వ్యక్తి గణేష్ నగర్‌లోని ఓ అద్దె ఇంట్లో నివాసముంటూ నల్లబండల కర్మాగారంలో కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కుటుంబ కలహాలు రావడంతో భార్య లక్ష్మీదేవి (40)తో ఇటీవల గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆమె కాలనీలోని వినాయకుడిని దర్శించుకొని ఇంటికి వచ్చారు. అనంతరం భర్త కూడా వెళ్లి ఇంటికి వచ్చే లోగా వంటగదిలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. పండగ పూట ఇలాంటి ఘటన జరగడంతో కాలనీలో విషాదం నెలకొంది.

అమ్మకు ఆసరా

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: తన సొంతూరి నుంచి బస్సు ఎక్కి అనంతకు చేరుకుంది. బస్టాండ్ పరిసరాల్లో నీరసం ఎక్కువ కావడంతో కింద పడింది. అక్కడి స్థానికుల సమాచారాన్ని అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన వచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ ఘటన గత నెల 30న జరిగింది. షాక్‌గురైన ఆ వృద్ధురాలు తన చిరునామా చెప్పడంలో తడబడింది. ఇన్నాళ్లూ అనాథగా ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఆస్పత్రి అవుట్ పోస్టు హెడ్‌కానిస్టేబుల్ త్రిలోక్‌నాథ్ ప్రత్యేక చొరవ తీసుకుని ఆ తల్లిని కొడుకుల చెంతకు చేర్చారు. కర్నూలు జిల్లా సంజామల మండలం కనాల గ్రామానికి చెందిన ఓబుళమ్మ ఇంట్లో ఎవరికి చెప్పకుండా బస్సు ఎక్కి వచ్చేసింది. తప్పిపోయిందని కొడుకులు భావించారు. ఆమె చిరునామా లభించే దాకా ఆస్పత్రి నర్సులు సపర్యలు చేశారు. ఆమె దగ్గర లభించిన ఆధార్ కార్డు ఆధారంగా హెడ్ కానిస్టేబుల్ త్రిలోక్ సంజామల పోలీసులకు సమాచారం పంపారు. ఆమె బిడ్డల ఫోన్ నెంబర్లను కనుకున్నారు. కుమారులు శనివారం వచ్చి ఓబుళమ్మను తీసుకెళ్లారు.


ఓబుళమ్మను తీసుకెళ్లడానికి వచ్చిన కొడుకు

నిమజ్జనంపై నిఘా!

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమం అలాగే సాగాలన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని సూచించారు. ఊరేగింపులో వినియోగించే ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలు కండిషన్‌లో ఉండేలా చూడాలన్నారు. భారీ ప్రతిమలను జాగ్రత్తగా తరలించాలన్నారు. డీఎస్పీలు జారీ చేసిన సీరియల్ నంబర్లు కనిపించేలా వాహనాలకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెద్ద శబ్దాలతో మైకులు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం, వేగంగా, నిర్లక్ష్యంగా నడపడం తగదన్నారు. నీటి వద్దకు పిల్లలను పంపవద్దన్నారు. చెరువులు, వాగులు, కుంటల్లో ఇసుక, మట్టి తవ్వడంతో గుంతలు పడి ఉంటాయి.. వీటిని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆదివారం పుట్టపర్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, ధర్మవరంలో నిమజ్జనం ఉంటుందన్నారు. ఐదోరోజు అనంతపురం, కదిరి, తాడిపత్రి పట్టణాల్లోనూ.. ఏడో రోజు హిందూపురంలో నిమజ్జనం కార్యక్రమం సాగుతుందన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే డయల్ 100కు లేదా 99898 19191కు ఫోన్ చేసి, వాట్సాప్ ద్వారా సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు.

పరీక్షల విభాగం మరింత పటిష్టం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జిల్లా సాధారణ పరీక్షల విభాగం (డీసీఈబీ)కి కొత్త జవసత్వాలు వచ్చాయని డీఈఓ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం డీసీఈబీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ పరీక్షలన్నీ ఇక రెగ్యులర్ తరహాలో నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర విద్య పరిశోధనా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల ద్వారా డీసీఈబీకి అసెస్‌మెంట్ సెల్ ఏర్పాటు చేశారన్నారు. అమర్‌నాథ్‌రెడ్డి, నాగేంద్ర, రవీంద్రరెడ్డి అసెస్‌మెంట్ సెల్‌లో ఉంటారు. నిరంతర సమగ్ర మూల్యాంకనంలో జిల్లాలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన వివరాలు, విద్యార్థుల మార్కులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉండటంతో ముగ్గురిని నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి నాగభూషణం, అనంత ఉప విద్యాశాఖాధికారి ఉమామహేశ్వరావు, జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఈఓ లక్ష్మీనారాయణ

డెంగీ జ్వరంతో విద్యార్థిని మృతి

74 ఉడేగోళం (రాయదుర్గం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని 74ఉడేగోళం గ్రామానికి చెందిన ఒకటో తరగతి విద్యార్థిని త్రిష (6) డెంగీ జ్వరంతో శుక్రవారం మరణించింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. బాలిక తల్లిదండ్రులు లింగప్ప, రత్నమ్మకు ఇద్దరు ఆడపిల్లలు. పెద్ద కూతురు త్రిషకు సోమవారం జ్వరం వస్తుండటంతో చికిత్స కోసం కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆసుపత్రికి తీసుకుపోగా వైద్యులు ప్రాథమిక చికిత్సలు అందించారు. బాలికకు రక్త కణాలు తక్కువగా ఉన్నందున మెరుగైన వైద్యం కోసం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మరణించింది.


త్రిష (దాచిన చిత్రం)

నేడు పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు

అనంతపురం ఆర్టీసీ, న్యూస్‌టుడే: వినాయకచవితి పండగ సెలవులు ముగిసిన సందర్భంగా ఆదివారం రాత్రి నగరం నుంచి పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతపురం నుంచి హైదరాబాద్‌కు 10, బెంగళూరుకు 30, చెన్నై 6, తిరుపతికి 3, నెల్లూరుకు ఒక బస్సును ప్రత్యేకంగా నడపనున్నట్లు పేర్కొన్నారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజరు తెలిపారు.

ఏఎస్ఓ, ఏపీఓ నియామకం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖకు సంబంధించి డేటా, ఇతర వివరాలను క్రోడీకరించడానికి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించారు. గతంలో పని చేసిన ఏఎస్ఓ జయచంద్రకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి వచ్చింది. ఆయన స్థానంలో ఏఎస్ఓగా శ్రీనివాసులు, ఏపీఓగా మంజునాథ్‌ను నియమిస్తూ డీఈఓ లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

ఐటీఐలో ప్రవేశానికి అవకాశం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటుకు ఐటీఐల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అవకాశం కల్పించినట్లు జిల్లా కన్వీనరు ప్రసాదరావు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 28లోగా ఐటీఐలో దరఖాస్తు అందజేయాల్సి ఉంటుంది. ప్రవేశాల తేదీలను ఆయా కళాశాలల్లో తెలుసుకోవచ్చని ఆయన సూచించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎస్ఎస్‌బీఎన్‌లో తక్షణ ప్రవేశాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో పీజీలో తక్షణ ప్రవేశాలు ఉంటాయని ప్రధానాచార్యులు నాగభూషణపాణి తెలిపారు. ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమాటిక్స్, ఎంకామ్‌లో ఖాళీలు ఉన్నాయి. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 30లోగా ప్రవేశాలు పొందవచ్చన్నారు.

'జల'గాటం!

(మొదటి పేజీ తరువాయి) కాల్వ (హెచ్చెల్సీ) 105 కి.మీ. బళ్లారి జిల్లాలో ఉంది. ఆ తర్వాత బొమ్మనహాళ్ మండలంలో మన జిల్లాలోకి ప్రవేశించి మరో 84 కి.మీ. ప్రయాణిస్తుంది. ఆ తర్వాత మధ్యపెన్నార్ (ఎంపీఆర్), పెన్నాఅహోబిళం సమతుల జలాశయం (పీఏబీఆర్), చిత్రావతి సమతుల జలాశయం (సీబీఆర్).. వీటికి నీటిని తరలించి నిల్వ చేసి, వేసవి ముగిసే వరకు జిల్లాలో తాగునీటి అవసరాలు తీర్చాల్సి ఉంటుంది. ప్రస్తుతం సీబీఆర్‌లో నీరు అడుగంటింది. ఇక్కడ ప్రస్తుతం 0.144 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఈ జలాశయం నుంచే ధర్మవరం, కదిరి పురపాలికలు, కొన్ని గ్రామాలు, పుట్టపర్తి మండలానికి తాగునీటిని అందిస్తారు. జలాశయంలో కనీసం 0.20 టీఎంసీల నీరుంటే ఆయా పురపాలికలకు నీరు తరలించే పంపింగ్‌లకు నీరు అందుతుంది. ప్రస్తుతం నీరు అడుగంటడంతో మట్టి వస్తోంది. అత్యవసరంగా సీబీఆర్‌కు కనీసం ఒక టీఎంసీ నీరు అవసరం ఉంది. ఈ నేపథ్యంలో త్వరగా టీబీ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాలని హెచ్చెల్సీ ఇంజినీర్లు కోరుతున్నారు.

ఇదిగో.. అదిగో..

మన జిల్లాలో తాగునీటి సమస్య నేపథ్యంలో ఈ నెల 22 నుంచే హెచ్చెల్సీకి నీరు విడుదల చేయాలని అధికారులు కోరారు. అయితే ఎగువన బళ్లారి పరిధిలో ఇంజినీర్లు నీటి విడుదల అడ్డగించేది.. డ్యామ్ నుంచి నేరుగా అనంతకు నీటిని విడుదల చేస్తే, మధ్యలో బళ్లారి పరిధిలో రైతులు నీటిని మళ్లించుకుంటే ఇబ్బందే అని సాకు చూపించి 22న నీటి విడుదల ఆపేశారు. ఈ నెల 30 నుంచి నీటిని విడుదల చేసే అవకాశం ఉందని చూచాయగా తెలిపారు. అయితే తాజాగా టీబీ డ్యామ్ ఇంజినీర్లు కొత్త ఆలోచన చేశారు. బళ్లారి పరిధిలో హెచ్చెల్సీకి సాగుకి నీటిని విడుదల చేస్తామని.. 15 రోజులపాటు నీటి విడుదల, మళ్లీ 15 రోజులు విరామం (ఆన్ అండ్ హాఫ్) విధానం అమలు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఇదే జరిగితే అనంతకు నష్టం కలుగుతుంది. మన జిల్లాకు కాల్వలో రోజుకు వెయ్యి క్యూసెక్కులు చొప్పున నీరు వస్తుంది. 15 రోజులు నిరంతరంగా నీరొస్తే.. ఎగువ నుంచి వృథా పోయి దాదాపు ఒక టీఎంసీ నీరు చేరుతుంది. అది తొలుత ఎంపీఆర్‌లో నిల్వచేయాలి. అక్కడి నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు పంపాలంటే వృథా చాలా ఎక్కువ ఉంటాయి. ఎంపీఆర్ నుంచి ఒక టీఎంసీ నుంచి పంపితే కనీసం అర టీఎంసీ కూడా చేరడం కష్టమవుతుంది. అందుకే విరామం లేకుండా కనీసం 45 రోజులు నీటి విడుదల ఉండాలని ఇక్కడి ఇంజినీర్లు కోరుతున్నారు. మరోవైపు డ్యామ్ ఇంజినీర్లు మాత్రం ఆన్ అండ్ విధానం అమలు చేస్తే మనకు ఇబ్బందులు తప్పవని అధికారులు భావిస్తున్నారు.

నియంత్రణ సవాలే...

హెచ్చెల్సీ 105వ కి.మీ. వరకు బళ్లారి జిల్లా పరిధిలో రైతులు సాగుకు నీటిని వినియోగించనుండటం, దిగువన మన జిల్లాలో మాత్రం అదే నీటిని తాగుకి మాత్రమే వినియోగించే పరిస్థితి రావడం ఇబ్బంది కలిగించనుంది. ఎగువన రైతులు సాగు చేస్తుంటే, మన జిల్లాలోని హెచ్చెల్సీ ప్రధాన కాల్వ వెంట రైతులు కూడా తామూ సాగు చేస్తామంటే సమస్యలు వస్తాయి. తాగునీరు కీలకం కావడంతో మన జిల్లాలో ఎట్టిపరిస్థితుల్లో కేవలం జలాశయాల్లో నీటిని నింపి, తాగుకి మాత్రమే వినియోగించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమ శింగనమల నియోజకవర్గం మీదుగా వెళ్లే ఎంపీఆర్ దక్షిణ కాల్వ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీలకు మూడేళ్లుగా నీరివ్వడం లేదని.. ఈసారి సీబీఆర్‌కు నీటిని తరలించకుండా తమకు నీరివ్వాలని ఎమ్మెల్సీ శమంతకమణి కలెక్టర్‌కు లేఖ రాశారు. సీబీఆర్‌కు కడప జిల్లాలోని గండికోట నుంచి నీటిని తీసుకోవాలని సూచించారు. అయితే సీబీఆర్‌లో తాగునీటికి తప్పని సరిగా నీటిని నిల్వ చేయాలని, దక్షిణ కాల్వ పరిధిలో డిస్ట్రిబ్యూటరీలకు నీరివ్వడం కుదరదని హెచ్చెల్సీ ఇంజినీర్లు బదులిచ్చినట్లు తెలిసింది. సీబీఆర్ జలాశయం కడప జిల్లాలో ఉన్నప్పటికీ అక్కడి నుంచి కదిరి, ధర్మవరం, పుట్టపర్తిలకు నీరు అందుతుందని అందులో పేర్కొన్నట్లు తెలిసింది.





అందరివాడికి ఆత్మీయ సత్కారం

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శనివారం తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ముప్పవరపు వెంకయ్యనాయుడికి రాజధాని వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఊరూవాడా ఏకమై.. చిన్నాపెద్దా కలిసి వచ్చి.. కరతాళధ్వనులతో ఆయన రాకను వేడుకగా నిర్వహించారు. దారి పొడవునా.. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. చేతులలోని జాతీయ పతాకాలను ఊపుతూ జేజేలు పలికారు. వెంకయ్య అందరికీ అభివాదం చేస్తూ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకు సాగారు.

– ఈనాడు, అమరావతి







విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావు







గజమాలతో వెంకయ్యకు సత్కారం



గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య ముచ్చట్లు



సచివాలయం వద్ద జరిగిన సత్కార సభలో వెంకయ్యనాయుడుకి ఆశీర్వచనాలు అందిస్తున్న తితిదే వేదపండితులు



మోదీ మాస్క్‌తో అభిమాని





మార్గ పొడవునా విద్యార్థుల స్వాగత హేల



విమానాశ్రయం నుంచి ప్రదర్శనగా వెళుతున్న వెంకయ్య





గన్నవరం నుంచి విజయవాడ వరకు జాతీయపతాక రెపరెపలు



తప్పెట గుళ్ల కళాకారుల ఉత్సాహం

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..

ఉప రాష్ట్రపతి ర్యాలీ గన్నవారం విమానాశ్రయం నుంచి ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు ఉదయం 8గంటలకే రహదారుల పైకి చేరుకున్నారు. క్రమ శిక్షణతో మెలిగి.. రహదారికి పక్కగా వరుసగా నిలబడ్డారు. విమానాశ్రయం వీఐపీ ద్వారం వద్ద నుంచి ప్రారంభించి.. స్వాగత ఏర్పాట్లు అట్టహాసంగా చేశారు. వందలాది కళాకారులు నృత్యాలు, విచిత్ర వేషధారణలు, విన్యాసాలు, ప్రదర్శనలతో ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు పగటి వేషాలు, జానపద, గరగ నృత్యాలు, పులివేషాలు, గిరిజన కొమ్ము నృత్యాలు, తప్పెటగుళ్లు, డ్రాగన్లతో ప్రదర్శనలను దారి పొడుగునా ఏర్పాటు చేశారు. గ్రామీణ డప్పు వాయిద్య కళాకారులు, కోలాట కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రారంభంలో సెయింట్ జాన్స్ విద్యార్థులు తమ బ్యాండ్‌తో ఆకట్టుకున్నారు. బందరు రోడ్డులో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు తమ బ్యాండ్‌తో అదరగొట్టారు. ఇలాగే దారిలో విద్యార్థులు ఎక్కడికక్కడ ఉత్సాహంగా స్వాగత వేడుకల్లో పాల్గొన్నారు.

దారి పొడవునా జేజేలు

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నెమ్మదిగా.. సాగుతూ ముందుకెళ్లింది. 23 కిలోమీటర్ల మేర విద్యార్థులు, ప్రజలు, నాయకులు ఉండడంతో అందరినీ పలకరిస్తూ.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకుసాగారు. దీంతో విమానాశ్రయం వద్ద ఉదయం 9.20 నిమిషాలకు ప్రారంభమైన ర్యాలీ.. విజయవాడ ప్రకాశం బ్యారేజీ సమీపంలో ఉన్న శనీశ్వరాలయం వద్దకు చేరుకునే సరికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. జాతీయ రహదారి మీదుగా సాగిన ర్యాలీ రామవరప్పాడు చౌరస్తా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం, రమేష్ ఆసుపత్రి మీదుగా బెంజిసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి బందరు రోడ్డులోనికి ప్రవేశించి.. ఇందిరాగాంధీ స్టేడియం, స్వరాజ్యమైదానం, పోలీస్ కంట్రోల్‌రూం ముందున్న పైవంతెన మీదుగా.. మున్సిపల్ కార్పొరేషన్ ముందునుంచి సాగింది. బెంజిసర్కిల్ వద్ద భారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కత్తి, కర్ర సాముతో పాటూ అన్ని రకాల కళాకారులు తమ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. మధ్యలో అక్కడక్కడా వాహనాన్ని ఆపి.. స్థానిక నాయకులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద తెదేపా, భాజపా నాయకులు స్వాగతం పలికారు. అక్కడితో.. ఓపెన్‌టాప్ స్వాగత ర్యాలీ ముగిసింది. అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకున్న వెంకయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పౌర సన్మానం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





ఆకట్టుకున్న గిరిజన నృత్యం



ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచిన గిరిజన యువతులు



మత్స్యకారుల వేషధారణలో విద్యార్థులు



బేతాళ నృత్యాల సందడి



బ్యాండ్ బాజారే



హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

హంద్రీనీవా కాలువ పనులు ప్రారంభించిన అధికారులు ★ అడ్డుకున్న రైతులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: భూముల పరిహారం విషయం హైకోర్టులో ఉండగానే అధికారులు పనులు ప్రారంభించడం ఉద్రిక్తతకు దారితీసింది. పుట్టపర్తి సమీపంలో 9వ ప్యాకేజీలోని 14.80 ఎకరాల భూమికి మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని రైతులు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం ఇక్కడ పెండింగ్‌లో ఉన్న కాలువ పనులను అధికారులు ప్రారంభించగా రైతులు అడ్డుకున్నారు. పనులకు తాము వ్యతిరేకం కాదని, సమీప భూముల ధరలకు అనుగుణంగా పరిహారం అందించాలని కోరుతున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో కోర్టుకు వెళ్లగా స్టే ఇచ్చారని ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ శివరామిరెడ్డి, ఈఈ శ్రీనివాస్‌తో వాగ్వాదానికి దిగారు. న్యాయమైన పరిహారం అందించాలని కోరితే అరెస్టు చేయడం తగదని రైతులు ముమ్మనేని వెంకట్రాముడు, ముమ్మనేని నారాయణస్వామి, రామ్మోహన్, వెంకటనారాయణ, అమ్మినేని వివేకా, అమరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టులో కేసు నడుస్తున్న భూమిలో పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. భూములు కోల్పోతే ఎలా బతకాలని, న్యాయమైన పరిహారం అందించాలని యంత్రాలను అడ్డుకున్నారు. పోలీసులు అరెస్టు చేసేందుకు సిద్ధమవుతుండగా ఆత్మహత్య చేసుకుంటామని కొందరు రైతులు ఒంటిపై కిరోసిన్ పోసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని బుక్కపట్నం పోలీసుస్టేషన్‌కు తరలించారు. పోలీసులు, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హైకోర్టులో తప్పక న్యాయం జరుగుతుందని రైతులు పేర్కొన్నారు. ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ జేసీ ఆదేశాల మేరకు హంద్రీనీవా 9వ ప్యాకేజీ పెండింగ్‌లో ఉన్న 500 మీటర్ల పనులను ప్రారంభించామన్నారు. ఆర్డీవో వెంకటేష్ ఆదేశాల మేరకు పనుల వద్ద ఎలాంటి అడ్డంకులు ఎదురవకుండా రక్షణ కల్పించామని, రైతులపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈలు విశ్వనాథ్, రామునాయక్, తహసీల్దార్ సత్యనారాయణ, సీఐలు బాలసుబ్రమణ్యంరెడ్డి, రవికుమార్, ఎస్సైలు వెంకటేష్‌నాయక్, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్‌రావు, స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.


రైతులను అరెస్టు చేస్తున్న పోలీసులు


ఒంటిపై కిరోసిన్ పోసుకుంటున్న రైతు


మోహరించిన పోలీసు యంత్రాంగం

అవివాహితులకు సువర్ణావకాశం

- ★ నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో ఉచిత రిజిస్ట్రేషన్
- ★ అన్ని కులాల వారికి అవకాశం
- ★ వధువు/వరుడికి సంబంధించి ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి



ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అవివాహితులైన యువతీ, యువకుల కోసం అన్ని కులాలవారు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తిగల యువతీ, యువకులు వారి తల్లిదండ్రులు వధూవరుల వివరాలు బయోడేటాతో పాటు ఫొటోలను తీసుకుని ఉచితంగా నమోదుతో పాటు సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 27వ తేదీ ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నమోదు చేసుకునే అవకాశం ఉంది.

● సంప్రదించవలసిన చిరునామా...

★ ఈనాడు కార్యాలయం, డోర్.నెం.10-388, ఆదిమూర్తినగర్, దేవినర్సింగ్ హోమ్ వీధి, అనంతపురం. ఫోన్: 8008551134.

★ **గమనిక :** నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరు వారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

నేటి నుంచి జాతీయ క్రీడా దినోత్సవం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అనంత క్రీడాగ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆర్డీటీ క్రీడా సంచాలకులు నిర్మల్‌కుమార్ తెలిపారు. క్రీడల అభివృద్ధి కోసం పాటుపడుతున్న క్రీడాసంఘాల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులను రోజుకు ముగ్గురి చొప్పున మూడురోజుల పాటు సత్కరిస్తామన్నారు. అలాగే హాకీ, క్రికెట్, ఫుట్‌బాల్ పోటీలు కూడా నిర్వహిస్తామన్నారు. క్రీడాకారుల్లో స్ఫూర్తిని రగిలించడానికి ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

హైకోర్టు ఆదేశాల మేరకే విచారణ

అనంత గ్రామీణం, న్యూస్‌టుడే: ఏడీసీసీ బ్యాంకు వ్యవహారాలపై సహకార శాఖ అధికారులు చేపట్టిన సమగ్ర విచారణను తప్పుపట్టడం సమంజసం కాదని సహకార శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు హితవు పలికారు. ఈ విచారణ హైకోర్టు, సహకార రిజిస్ట్రార్ ఆదేశాల మేరకే చేపట్టామని, ఇందులో ఎలాంటి దురుద్దేశం, వ్యక్తిగత కక్షలు లేవన్నారు. విచారణకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం సరికాదన్నారు. శనివారం డీసీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహకార శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫణిరాజ్, ఇతర సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, సుధీంద్రరావు, గంగాధర్, వెంకటేష్ తదితరులు మాట్లాడారు. సహకార సంఘాలు, బ్యాంకులు సక్రమంగా నడిచేలా మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత సహకార శాఖకు ఉందన్నారు. అందులో ఎలాంటి అవకతవకలు జరిగినా విచారణ చేపట్టి నివేదిక పంపించే అధికారం కూడా ఉందని గుర్తుచేశారు. సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడితే కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని హెచ్చరించారు. విచారణ అధికారి అయిన డిప్యూటీ రిజిస్ట్రార్ నారాయణస్వామికి బ్యాంకుపై, ఉద్యోగులపై వ్యక్తిగతంగా ఎలాంటి కక్షలు లేవన్నారు. విచారణలో ఎలాంటి పొరబాట్లు దొర్లినా మళ్లీ అప్పీల్ చేసుకోవడానికి అవకాశముందన్నారు.


మాట్లాడుతున్న సహకార శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు

ఉపకార వేతనాలకు దరఖాస్తు

లక్ష్మీనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అందించే ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్, మెరిట్‌కమ్‌మీన్స్ ఉపకార వేతనాలు పొందేందుకు మైనార్టీ వర్గాలకు చెందిన (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్దులు, జైన్స్) విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి బాబాతాజుద్దీన్ తెలిపారు. http:///scholarships.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు ఎలా చేసుకోవాలి, ఏఏ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి.. తదితర వివరాలకు 08554-246615 నంబరుకు ఫోన్‌చేయవచ్చని ఆయన సూచించారు.

నైతిక విలువల పెంపే లక్ష్యం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలు పెంపొందించాలన్న సదుద్దేశంతో గతేడాది తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యంలో సనాతన ధార్మిక ధర్మ పరిచయం, ధర్మప్రవేశిక పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన జిల్లా విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. ధర్మ పరిచయంలో కదిరికి చెందిన వర్షితజాబిలి రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి సాధించగా, జిల్లా స్థాయిలో మొదటి మూడుస్థానాలో నవీన్‌కుమార్ శివప్రసాద్, పెద్దన్న, ధర్మప్రవేశికలో అనంతకు చెందిన గాయత్రి, హరికుమార్, అశ్విని బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో శ్రీపాదవేణు, నాగేశ్వరి, బాబు, పండిట్‌వేణు తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకుంటున్న విజేతలు

ప్రశాంతంగా గ్రూపు-1 పరీక్ష


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వీరపాండియన్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రూపు-1 ప్రధాన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఎస్ఎస్‌బీఎన్‌లో జరిగిన పరీక్షను కలెక్టర్ వీరపాండియన్, డీఆర్వో మల్లీశ్వరీదేవి తనిఖీ చేశారు. 688 మంది అభ్యర్థులకు గాను 410 మంది హాజరయ్యారు. ఈనెల 28 నాటికి గ్రూపు-1 పరీక్షలు ముగుస్తాయి.

వ్యవసాయాధికారిపై వేటు

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన బ్రహ్మసముద్రం మండల వ్యవసాయాధికారి కె.కిరణ్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శనివారం రాత్రి కలెక్టర్ వీరపాండియన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన కళ్యాణదుర్గం భూసార సంరక్షణ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. బ్రహ్మసముద్రం మండల వ్యవసాయాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. విధులకు హాజరు కాకపోవడం, విత్తన పంపిణీ, ఉన్నతాధికారులకు నిర్లక్ష్యంగా సమాధానాలు ఇవ్వడం, రైతుల నుంచి అనేక రకాలుగా ఫిర్యాదులు అందాయి. అవన్నీ పరిగణలోకి తీసుకుని జేడీఏ శ్రీరామ్మూర్తి కలెక్టర్‌కు నివేదికను పంపారు. దస్త్రం పరిశీలించిన కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రోగులకు మెరుగైన వైద్యం


మాట్లాడుతున్న జగన్నాథ్

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: 'ఇటీవల రెండు వర్గాలు అనవసర ఆందోళన చేయడం సమంజసం కాదు. అన్ని కేడర్ల ఉద్యోగులు, వైద్య సిబ్బంది పని చేయడం వల్లే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యచికిత్స అందిస్తున్నాం. నర్సులు, హౌస్ సర్జన్లు కూడా బాగా పని చేస్తున్నారు. సమన్వయం లోపంతోనే కొన్ని ఘటనలు తలెత్తాయని' ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ జగన్నాథ్, ఇన్‌ఛార్జి ఆర్ఎంఓ డాక్టర్ విజయమ్మ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్టయిఫండ్ కోసం హౌస సర్జన్లు మూడు రోజులు నిరసన తెలియజేశారు. నర్సుల పనులన్నీ తామే చేస్తున్నామంటూ హౌస్ సర్జన్లు చెప్పారు. దీంతో నర్సులు కూడా నిరసన తెలియజేశారు. ఇదంతా సమన్వయం లోపం వల్లే జరుగుతోంది. ఇకపై అనవసర ఆందోళనలకు చెక్ పెడతామన్నారు. ఓపీ, ఐపీ సేవలు పెరిగాయి. రెట్టింపు స్థాయిలో రోగులు పెరిగారు. పని ఒత్తిడి ఉన్నా అందరూ ఓర్పు, సహనంతో పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

30న నేత్రదానంపై అవగాహన

నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 30న ఆస్పత్రిలో వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ జగన్నాథ్, డీబీసీఎస్ డీపీఎం డాక్టర్ కన్నెగంటి భాస్కర్ తెలిపారు. వచ్చేనెల 8వ తేదీ దాకా పక్షోత్సవాలు జరుగుతాయన్నారు.

పెద్దాస్పత్రిలో నర్సుల నిరసన

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: హౌస్ సర్జన్ల వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో నర్సులు నిరసన తెలియజేశారు. నర్సుల పనులన్నీ తామే చేస్తున్నామంటూ హౌస్ సర్జన్లు చెప్పడంపై సరికాదన్నారు. ఈ సందర్భంగా నర్సుల సంఘం నాయకులు భాగ్యరాణి, పద్మావతి, నిర్మల, హేమలత తదితరులు మాట్లాడుతూ పని వేళల్లో తాము పనిచేస్తున్నాం. పని భారం ఉన్నా రోగుల ప్రయోజనాల దృష్ట్యా అన్ని రకాల సేవలు అందిస్తున్నాం. అయినా అనవసరంగా తమపై నిందలు వేయడం సరికాదన్నారు. ఈలోపు ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ జగన్నాథ్ అక్కడికి చేరుకుని నిరసనను విరమించాలని సూచించారు. ఆయన సూచన ప్రకారం నర్సులు ఆందోళన విరమించి విధులకు హాజరయ్యారు.



ఓపీ వద్ద నర్సుల నిరసన



గుంతకల్లులో కృష్ణదేవరాయులు..



కదిరి: నెమలి పింఛాలతో



ధర్మవరంలో రైతన్న..



ధర్మవరంలో నేతన్న..



ధర్మవరంలో బ్యాంకింగ్ గణపతి

ఏకదంతం.. బహు రూపం!



అగళి మండలం బొమ్మసానిపల్లిలో మట్టి గణపయ్య



రాప్తాడు: రామినేపల్లిలో చిరుధాన్యాలతో అలంకరణ

విభిన్న రూపాల్లో గణనాథుడు ఆకట్టుకుంటున్నాడు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఊరూరా వినాయక విగ్రహాలను కొలువుతీర్చారు. ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశారు. అందులో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. చిన్నాపెద్దా అంతా వేడుకల్లో పాల్గొంటున్నారు.

– న్యూస్‌టుడే బృందం



కళ్యాణదుర్గంలో ...



గుత్తిలో వైద్యనారాయణుడు..



తాడిపత్రి విజయనగర్ కాలనీలో సైకిల్ విడిభాగాలతో గణనాథుడు



జైలవకుశ చిత్రహీరోగా ధర్మవరం లక్ష్మీనగర్ మహా గణపతి



తాడిపత్రి గాంధీకట్ట వద్ద వీహెచ్‌పీ ఆధ్వర్యంలో..



హిందూపురం చౌళూరులో...



రాయదుర్గం: తారాజిన్నా వద్ద బాహుబలి ఆకారంలో వినాయకుడు

ప్రశాంతినిలయంలో ఆకట్టుకున్న చవితి వేడుకలు



విద్యార్థుల నృత్య ప్రదర్శన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రశాంతినిలయంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం సాయికుల్వంత్ మందిరంలో వివిధ రంగుల పుష్పాలతో మహాసమాధిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. వేదపఠనంతో సాయి భక్తిగీతాలను ఆలపిస్తూ విద్యార్థులు వేడుకలను ప్రారంభించారు. సత్యసాయి విద్యార్థులు సంప్రదాయ నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించారు. భక్తులు, సత్యసాయి విద్యార్థులు సంయుక్తంగా వినాయకుని కీర్తిస్తూ కమనీయంగా గీతాలను ఆలపించారు. వేలాది మంది భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఆదివారం సాయంత్రం 3.30కు ప్రశాంతినిలయం, సత్యసాయి విద్యాసంస్థలు, ఆసుపత్రులు, విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను సత్యసాయి మహాసమాధి చెంతకు తీసుకొస్తారు. 5 గంటలకు సాహెబ్‌చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు.



జై గణేష్ నృత్యం

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

- ★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

- ★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

- ★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

- ★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్క స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

- ★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

- ★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

- ★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

- ★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.
- ★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.
- ★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.
- ★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.
- ★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.
- ★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు — మార్కులు: 60

విభాగం - I

- ★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
- ★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
- ★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

- ★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
- ★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

- ★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
- ★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్ పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja <u>staked</u> Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was <u>to be</u> punished.
3) He is liable <u>to be</u> punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted <u>to be</u> a patriot.
2) You have to develop proper instructions <u>to be</u> given to it.
3) They are <u>to be</u> get the same place.
4) Two chlorine atoms has <u>to be</u> an s-p bond.
5) To be or not <u>to be</u> is the problem.
6) Do you like <u>to be</u> let alone?



7) Cause <u>to be</u> done.
8) Right <u>to be</u> elected and hold office.
9) If the United Nations is <u>to be</u> a universal organisation in the true sense.
10) Who are accepted <u>to be</u> a legal personality.
11) The proposition seems <u>to be</u> unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are <u>awards</u>. Rewards are things given to people for their <u>particular achievements</u>.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja


Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) <u>While</u> her sister <u>was singing</u>, she <u>was dancing</u>.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

❖ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

❖ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

❖ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

❖ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

❖ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

❖ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

❖ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

❖ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



❖ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ❖ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



❖ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్లు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

❖ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలాలంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

❖ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

❖ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

❖ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

❖ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

ఎందుకు? ఏమిటి? ఎలా?

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్నిపర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు బాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్;
ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

మన శక్తి కన్నా
చాలా సార్లు సహనం
మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Qualification = యోగ్యత
● నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH
2. FOREHEAD
3. WORM

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్నల్

అక్షరాలా బొమ్మ



జవాబులు: చిలిపి ప్రశ్న: మొదటి అక్షరం! అవే పదాలు : 1. నునుపు 2. నుదురు 3. పురుగు

సాంకేతిక సమస్యతో కష్టాలు

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీలో సర్వర్ సమస్య వెంటాడుతోంది. నిత్యం ఏదో ఒక సమయంలో సర్వర్ ఆగిపోతూనే ఉంది. దీంతో రైతులకు కష్టాలు తప్పడంలేదు. శనివారం జిల్లా అంతటా దాదాపు 3 గంటల పాటు సర్వర్ పనిచేయలేదు. రైతులకు నిరీక్షణ తప్పలేదు. జేడీఏ శ్రీరామ్మూర్తి గార్లదిన్నె, పామిడి మండలాల్లో విత్తన పంపిణీని పరిశీలించారు. ట్యాబ్‌లు పనిచేయక పోవడంతో రైతులు జేడీఏను ప్రశ్నించారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సాయంత్రం కలెక్టర్ బుక్కరాయసముద్రం మండలంలో విత్తన పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కలెక్టర్ చూస్తుండగానే సర్వర్ ఆగిపోయింది. వెంటనే రాష్ట్ర ఎన్ఐసీ అధికారులతో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్‌తో కలెక్టర్ మాట్లాడారు. సర్వర్ సమస్యను తెలియజేశారు. ప్రస్తుతం వర్షాలు కురిశాయి. విత్తనాలు వేసుకోవడానికి నేల పదును అయింది. విత్తనం చేతికందకపోతే ఎలాగని అన్నదాతలు రైతులు ప్రశ్నిస్తున్నారు.

అనుమతిలేని పురుగు మందులు విక్రయిస్తే చర్యలు

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే : అనుమతి లేని పురుగు మందులు, కాలం చెల్లిన మందులు రైతులకు అంగడితే కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం గ్రామీణం వ్యవసాయాధికారి వాసుప్రకాష్ హెచ్చరించారు. శనివారం అనంత నగరంలోని పలు దుకాణాల్లో వివిధ రకాల పురుగు మందుల నమూనాలను ఆయన సేకరించారు. వాటిని పరీక్షా కేంద్రానికి పంపుతామని, పరీక్షల్లో తేడాలొస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలో ఈ ఏడాది 28 పురుగు మందుల నమూనాలు తీయడం లక్ష్యంగా ఉందని, అందులో ఇప్పటికే 9 నమూనాలను సేకరించినట్లు ఆయన తెలిపారు. మిగిలిన నమూనాలను సత్వరమే పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.



దుకాణంలో పరిశీలిస్తున్న ఎంఏవో వాసుప్రకాష్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) –** ప్రాన్స్ తెంపుర & యెకిసొప్బ చికెన్ నూడుల్స్, **ఉ.9.30: గోరుముద్దలు –** టమాటో కోకోనట్ సూప్, **ఉ.11.00: బాబాయ్ హోటల్ –** వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, **ఉ.11.30: సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00: అతిథి** - ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా చెఫ్** - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, **మ.2.45: పదండి విందుకు –** ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ –** సఫేద్ చికెన్, **మ.3.30: మా ఊరి రుచులు –** బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, **సా.5.00: స్నాక్స్ –** బ్రెడ్ దహీ వడ, **రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15:** సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 **లక్ష్యం,** 11-00 ఘంటారావం, 11-30 **తెలుగు వెలుగు, మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది? సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న **గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 **లక్ష్యం,** 11-00 ఘంటారావం, 11-30 **తెలుగు వెలుగు, మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: **అఆ, మధ్యాహ్నం:** 12-00 **ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్,** 03-00 సినిమా: **శ్రీమంతుడు, సాయంత్రం:** 06-00 సినిమా: **డోర,** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్-2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్ట్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/ం సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. సమగ్ర సస్యరక్షణలో ఎరల ప్రాధాన్యం
2. డ్రమ్‌సీడర్‌తో వరి సాగు - ప్రయోజనాలు
3. పాడిపశువుల పోషణలో జాగ్రత్తలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

పచ్చిరొట్ట పైర్లకు ఉండాల్సిన లక్షణాలు: తక్కువ రోజుల్లో పెరిగి ఎక్కువ పచ్చిరొట్టను ఇచ్చేలా ఉండాలి. అన్ని రకాల నేలల్లో త్వరగా పెరిగి, కలుపు పెరుగుదలను అరికట్టేదిగా ఉండాలి. నేలలో కలియదున్నినప్పుడు త్వరగా కుళ్ళి భూమిలో కలిసేలా ఉండాలి. పప్పుజాతికి చెందిన పచ్చిరొట్టయితే గాలి లోని నత్రజనిని స్థిరీకరించి నేల సారాన్ని పెంచుతుంది.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పాడి పశువుల్లో ఈసుడు రోగం-నివారణ

బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.



వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంభంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళ వాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– **కె.బాలబ్రహ్మం,** పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్ల చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరీకరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– **కిల్లి లక్ష్మణ్,** ఏరువాక కేంద్రం, విజయనగరం


గుంతకల్లులో...


గోరంట్లలో పూజలు చేస్తున్న భక్తులు

వెండి గణపయ్య... దీవించెనయ్యా

గోరంట్ల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వెండి వినాయక విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. 70 కిలోల బరువు గల ప్రతిమను ఆర్యవైశ్య సంఘం వారు రెండేళ్ల కిందట చేయించారు. అప్పటి నుంచి వినాయక చవితి పండగకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నారు. అలాగే రాయదుర్గం, గుంతకల్లులో వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. **- న్యూస్‌టుడే, బృందం**


రాయదుర్గంలో దశభుజ గణపతి

ఔషధ రంగంలో అవకాశాలు

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: యువతకు ఔషధ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఉపకులపతి రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం ఎస్కేయూలోని ఔషధ కళాశాల ఆధ్వర్యంలో 'ఔషధ రంగంలో నూతన పోకడలు' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ కళాశాలలో చేరితే విద్యార్థులకు అదనపు నైపుణ్యాలు పెంచుకోవచ్చన్నారు. వైద్యరంగానికి ఔషధ రంగానికి మధ్య విడదీయరాని బంధం ఉందని గుర్తు చేశారు. నాణ్యత గల మందుల తయారీకి విస్తృతమైన పరిశోధనలు చేయాలన్నారు. ఫార్మసిస్టులపై ప్రజలు ఎంతో నమ్మకాన్ని పెట్టుకుని ఉంటారన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకూడదన్నారు. రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ ఈ కోర్సు చేసిన వారికి ఉపాధికి ఢోకా ఉండదని గుర్తు చేశారు. సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ సైన్సు, ఆర్ట్సు కళాశాలల ప్రధానాచార్యులు రంగస్వామి, కృష్ణానాయక్, ఔషధ కళాశాల ప్రధానాచార్యులు రఘు పాల్గొన్నారు.

అన్నవరం అన్నదానం ట్రస్ట్‌కు విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే : తూర్పుగోదావరి జిల్లాలోని అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీసత్యదేవా నిత్య అన్నదానం ట్రస్ట్‌కు పలువురు భక్తులు రూ. 1.94 లక్షల విరాళాలు అందించారు. వారిలో అనంతపురం జిల్లా ముద్దుటుంగరం గ్రామానికి చెందిన దొడియం నారాయణరెడ్డి అనే భక్తుడు దొడియం మల్లారెడ్డి, పాపమ్మల పేరు మీద రూ. 1,50,116 విరాళాన్ని ఏఈవో వైఎస్ఆర్ మూర్తికి అందించారు.


సప్తగిరి సర్కిల్‌లో కదిలే బొమ్మల ప్రదర్శన


పూజలు నిర్వహిస్తున్న మేయర్

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: నరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీఖాద్రీలక్ష్మీనారసింహుడి ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి భక్తులకు స్వామి వారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 95 అభిషేకాలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామి వారి దర్శనం కొనసాగుతుంది. స్వామివారి నిత్యాన్నదానంలో శనివారం 1333 మంది భోజనం చేశారు. శనివారం 1150 మంది తలనీలాలు సమర్పించారు. ఆలయంలో బసచేసేందుకు 45 గదులను రిజర్వు చేసుకున్నట్లు ఆలయ వర్గాల సమాచారం. అన్నదానం కోసం భక్తుల నుంచి రూ. 56,800 విరాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఆదిదేవునికి కోటిదండాలు



అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో వినాయక ఉత్సవసమితి ఆధ్వర్యంతో ఉత్సవాలను నగరమేయర్ స్వరూప ప్రారంభించారు. పతాకావిష్కరణ, ప్రత్యేక పూజలు చేశారు. మండపంలో సామూహిక గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పఠనం నిర్వహించారు. అలాగే కదిలే బొమ్మల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన తిలకించేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు దీరారు. నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద ఉన్న వరసిద్ధి వినాయకుడి ఆలయం, చెరువు కట్టలపై వెలసిన విజయ గణపతి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మూలవిరాట్టులకు వెండి కవచాలంకరణ చేశారు.

← రైల్వేస్టేషన్ వద్ద వెండి కవచాలంకరణలో వరసిద్ధి వినాయకుడు

సవాళ్లను ఎదిరిస్తే విజయాలు

నవోదయలో బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

లేపాక్షి, న్యూస్‌టుడే: చురుకైన మేధస్సు, ఆరోగ్యకరమైన శరీరం క్రీడలతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు పిలుపునిచ్చారు. లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో హైదరాబాద్ ప్రాంతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను శనివారం ప్రారంభించారు. విద్యాలయ ప్రిన్సిపల్ భాస్కర్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించిన పోటీలకు ముఖ్య అతిథులుగా బీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌తోపాటు కేవీఆర్ రియాల్టీ ఎండీ కొండారెడ్డి, చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ కాశయ్య, తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంఈవో నాగరాజునాయక్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు క్రీడాపతాకాన్ని అవిష్కరించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రంగనాయకులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితమనే క్రీడలోనూ సవాళ్లను ఎదిరించి విజేతలుగా నిలవాలని సూచించారు. విద్య, క్రీడలు రెండూ ఎంతో అవసరమన్నారు. మూడురోజుల పాటు నిర్వహించే పోటీలకు దక్షిణ భారతదేశంలోని ఎనిమిది క్లస్టర్ల నుంచి కాలికట్, చిత్రదుర్గ, తూర్పుగోదావరి, ఎర్నాకులం, హాసన్, కోప్పల్, మెదక్, కారైకల్ జిల్లాల నవోదయ విద్యాలయాల నుంచి 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మల్లికార్జున, వివిధ రాష్ట్రాల విద్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న రంగనాయకులు


హోరాహోరీగా తలపడుతూ...